అలనాటి ఆణిముత్యాలు.. చలనచిత్ర గీతాలు



శంకరనారాయణ, వైఎస్ఆర్ శాస్త్రిని సన్మానిస్తున్న సీఎస్ మోహన్‌రావు, వీపి లక్ష్మి

చిక్కడపల్లి: శాస్త్రీయ లలితగీతాలు మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ప్రముఖ హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. సాంస్కృతిక సంస్థ కళాధరి ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాయ గానసభలో అలనాటి ఆణిముత్యాలు (చలన చిత్రగీతాలు) శీర్షికతో నిర్వహించిన సినీసంగీత విభావరికి హాజరై ఆయన మాట్లాడారు. గాయకులు ఏకగళ, యుగళ పాటలను శ్రవణానందంగా ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శంకరనారాయణతో పాటు ప్రముఖ గాయకుడు వైఎస్ఆర్ శాస్త్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ మోహన్‌రావు, వీపి లక్ష్మి, ఎస్‌వీ రామారావు, వీపి లక్ష్మి, కనకదుర్గ, ప్రభాకర్, కృష్ణ పాల్గొన్నారు.

దేహ నిర్మాణమే దేవాలయం

యోగ వాసిష్టం ప్రవచనంలో గరికపాటి

నల్లకుంట: దేహ నిర్మాణమే దేవాలయమని మహా సహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బాగ్ అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో 'యోగ వాసిష్టం'అనే అంశంపై ప్రవచనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డాక్టర్ గరికపాటి నరసింహారావు 'యోగ వాసిష్టం'పై ప్రవచనం చేశారు. ఈ ప్రవచన కార్యక్రమం 17వ తేదీ వరకు కొనసాగుతుందని శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రవచనం చేస్తున్న పద్మశ్రీ డా. గరికపాటి నరసింహారావు, హాజరైన భక్తులు

పద్యనాటక ఉత్సవం.. ప్రేక్షక రంజకం



చిక్కడపల్లి: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్యనాటకోత్సవాలు త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు వేదికలో కొనసాగుతున్నాయి. మంగళవారం సాయంత్రం ప్రదర్శించిన చింతామణి, భవానీశంకరుల ప్రణయ సన్నివేశం ప్రేక్షక రంజకంగా సాగింది. చంద్రబాబునాయుడు దర్శకత్వం వహించిన నాటకంలో చింతామణిగా చాగంటి సాయిలక్ష్మి, భవానీశంకరుడిగా పి.సాయివెంకట్ నటించారు. వారు నాటక ప్రదర్శనను రక్తి కట్టించారు. ఈ పద్యనాటకానికి వీరబ్రహ్మం తబల సహకారం అందించారు. అనంతరం కళాకారులను ఉత్సవ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, సత్యనారాయణ, లోకం కృష్ణయ్య, పూజిత, మది నస్రీన్, లంకా లక్ష్మీనారాయణ, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పును పునఃసమీక్షించాలి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నగర చైర్మన్ రాజు



కవాడిగూడ: ఎస్సీలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరిస్తూ ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు పునఃసమీక్షించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నగర చైర్మన్ రాజు ఉస్తాద్ డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా జూన్ 2014 నుంచి అమలులో ఉన్న అంశాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూన్ 2014 నుంచి ఇప్పటివరకు దళిత బంధు, గురుకుల విద్యాసంస్థల అడ్మిషన్లు, అంబేడ్కర్ విదేశీ ఓవర్సీస్ తదితర పథకాలలో ఎస్సీ కులాల వారీగా లెక్కలు తీయాలన్నారు. ఎస్సీ కులాల వారీగా లబ్ధిదారులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీలలో క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను పెరిగిన జనాభాకు అనుగుణంగా 15శాతం నుంచి 20శాతానికి పెంచాలన్నారు. ఎస్సీ జాబితాలో ఉన్న 59 కులాలలో అత్యంత వెనుకబడ్డ కులాలను గుర్తించి వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ఖర్చులు, మిగులు నిధుల వివరాలు ప్రభుత్వం వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో సమితి కో కన్వీనర్లు శంకర్, రంగన్న, జంగా శ్రీనివాస్, బల్వంతరావు, మాల రాజేందర్, మన్నె శ్రీధర్‌రావు, మేకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు చదువే ఏకైక మార్గం



అంబర్‌పేటలో జరిగిన పుస్తకాల పంపిణీలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: చదువులే పేద విద్యార్థులకు సిరి సంపదలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థి దశ దాటితే విద్యను అభ్యసించలేమని... ప్రతి విద్యార్థి నిర్లక్ష్యం చేయకుండా చదువుకోవాలని సూచించారు. మంగళవారం భారత సేవాశ్రమం ఆధ్వర్యంలో అంబర్‌పేట సీపీఎల్ రోడ్ లకోరియా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనకు గతంలో ఎంతో చొరువ తీసుకున్నానని చెప్పారు. భవిష్యత్తులో సహితం ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తానన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాశ్రమం స్వామిజీలు మునిశ్వరనంద, వెంకటశ్వరనంద, డిప్యూటీ డీఈవో విజయలక్ష్మి, బీజేపీ నాయకులు ఆనంద్‌గౌడ్, ఎలేటి అజయ్‌కుమార్, శ్యామ్‌రాజ్, నాగభూషణం చారి, యశ్వంత్, శ్రీకాంత్, ఆయోధ్య రాములు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం అందరికీ ఆదర్శం

ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి



అబ్దుల్ కలాం స్ఫూర్తి పురస్కారాలు అందుకున్న వారితో ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి

చిక్కడపల్లి: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అందరికీ మార్గదర్శి అని ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. మంగళవారం త్యాగరాయ గానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికులు కలాం అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురికి అబ్దుల్ కలాం స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఎస్.శ్రీనివాస్‌చార్యులు, నరసింహ శర్మ, జి.సత్యనారాయణ, విజయశ్రీ, నరసింహ శర్మ, జి.సత్యనారాయణ, విజయశ్రీ, నరసింహులుగౌడ్, అనంతరామకృష్ణశర్మ, మంజుల, కుమారస్వామి, మాధురి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కలాం జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తి..

నల్లకుంట: పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి వరకు ఎదిగిన క్షిపణి శాస్త్రవేత్త, మిస్సైల్‌మ్యాన్ మాజీ రాష్ట్రపతి దివంగత డా. ఏపీజే అబ్దుల్ కలాం జీనవ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్‌చైర్మన్ కట్టెల సుభాష్ అన్నారు. కట్టెల సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లకుంట తిలక్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి అజయ్‌కుమార్, సీనియర్ నేత ఎస్.హరినాథ్‌రెడ్డిలతో కలిసి కలాం చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న కూడా అతన్ని వరించిందని పేర్కొన్నారు. కలాం ఎప్పుడూ చెప్పే 'కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి'అనే సందేశం ప్రతి ఒక్కరిలో ఆలోచన రగిలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, ఎస్.హరినాథ్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, సీహెచ్. మురళీకృష్ణ, ఎడ్ల నరేందర్‌రెడ్డి, శరత్, విశ్వమ్, శ్రీనివాస్ యాదవ్, ఎం.మురళీ కృష్ణ, ఈశ్వర్, కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకం

చిక్కడపల్లి: అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకమని కమర్షియల్ టాక్స్ రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ వై.సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం గర్వించదగ్గ వ్యక్తి కలాం అని కొనియాడారు. నిరాడంబర జీవితాన్ని గడిపి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, ఏఓ సతీష్‌కుమార్, సిబ్బంది కోట మురళీకృష్ణ, సంధ్యారాణి, రంజిత్‌కుమార్, సుమన్, జితేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమర్షియల్ టాక్స్ రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ఓబీసీ వైస్‌చైర్మన్ కట్టెల సుభాష్

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ డిమాండ్

కవాడిగూడ: రాష్ట్రంలో మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.6వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను నేటి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తోందని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ఆజాద్ విమర్శించారు. మరోవైపు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సోమవారం నుంచి కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం వారితో చర్చలు జరిపి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యం తగ్గించడం సరికాదన్నారు. బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

సమగ్ర కులగణనపై కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ హర్షం



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ సభ్యులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సమగ్ర కులగణన చేపడతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మంగళవారం కమిటీ చైర్మన్ బాలరాజుగౌడ్, కన్వీనర్ వెంకన్నగౌడ్, సభ్యులు ఆయనను కలిశారు. ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగణనలో మహేష్ కుమార్ గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అందుకు సమన్వయ కమిటీ తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మధుయాష్కీగౌడ్, వీహెచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానించిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనలను ఆచరణలో పెడితే యువత రాణిస్తారు

చిక్కడపల్లి: దేశాభివృద్ధిలో యువత పాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉందని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డులో జరిగిన 'యువత –సవాళ్లు'అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. యువత తమ ఆలోచనలను ఆచరణలో పెడితే రాణిస్తారని అన్నారు. జీవన ప్రయాణంలో కష్టాలు, వైఫల్యాలు ఎదురవుతాయని వాటిని అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రఘు, ప్రముఖులు కృష్ణవేణి, స్వరూపరాణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

జనాభాకు అనుగుణంగా పైప్‌లైన్లను ఆధునీకరిస్తాం



అరవింద్‌నగర్‌లో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గంలో జనాభాకు అనుగుణంగా మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునీకరణకు యుద్ధప్రాతిపాదికన చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తెలిపారు. ప్రజలు కూడా నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మంగళవారం కవాడిగూడ డివిజన్ అరవింద్‌నగర్ కాలనీలో రూ.40లక్షల బడ్జెట్‌తో నూతనంగా నిర్మించ తలపెట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ జి. రచనశ్రీతో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

● ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునీకరణ తరువాతే రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అరవింద్‌నగర్ కాలనీవాసులకు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణంతో సమస్య తీరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముఠా జైసింహ, జి.వెంకటేష్, వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, ఎంసీ మహేందర్‌బాబు, ఎ. ప్రభాకర్ గంగపుత్ర, కాలనీవాసులు పాల్గొన్నారు.

20న మున్నూరుకాపు సంఘం రాష్ట్రస్థాయి సమావేశం

కాచిగూడ: మున్నూరుకాపు సంఘం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 20వ తేదీన బర్కత్‌పురలోని సంఘం కార్యాలయంలో జరుగుతుందని సంఘం గ్రేటర్ అధ్యక్షుడు ఆర్‌వీ మహేందర్ కుమార్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య అధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్షుల నియామకం, కమిటీలను ఏర్పాటు జరుగుతుందన్నారు. మహిళా, రైతు, యూత్ , సీనియర్ సిటిజన్, లీగల్ సెల్ వంటి అనుబంధ కమిటీల ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లోప్రెషర్, కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి



వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలసి వినతి పత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి: అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని వాటర్‌వర్క్స్ అధికారులను మంగళవారం గాంధీనగర్ కార్పొరేటర్ పావని కోరారు. ఈ మేరకు వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... డివిజన్‌లోని తాగునీటి సరఫరా లోప్రెషర్ సమస్యలను పరిష్కరించాలన్నారు. బస్తీలో కలుషితనీటి సరఫరా సమస్య పునరావృతం కాకుండా అవసరమైతే నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఇటీవల రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ వాటర్ వార్క్స్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని కోరానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

22న కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

కాచిగూడ: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఈ నెల 22వ తేదీన జిల్లా కలెక్టరేట్లు, మండల తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. 4 నెలలుగా విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ.4వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్‌ను రూ.5,500 నుంచి రూ.20వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఉందానగర్–ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (40) పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యం

కాచిగూడ: ఓ బాలిక అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నింబోలిఅడ్డ ప్రాంతానికి చెందిన బాలిక (17) కోఠిలోని ఓ దుకాణంలో ఉద్యోగం చేస్తోంది. సోమవారం ఇంటి నుంచి ఉద్యోగానికి వెళ్లిన ఆమె ఇంటికి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం ఎంత వెతికినా లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

కార్మిక హక్కుల కోసం పోరాడతాం



టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కవాడిగూడ: భారత కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) హైదరాబాద్ మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి. ప్రవీణ్ అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఐఎఫ్‌టీయూ విలీన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 20న ఐఎఫ్‌టీయూ తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభకు కార్మిక వర్గం హాజరై జయప్రదం చేయాలని కోరారు.

– కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే కాకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఉపాధ్యక్షులు హనుమేష్, నగర నాయకులు లింగంగౌడ్, నల్లన్న, పి.ప్రభాకర్, మహ్మద్, అఫ్జల్, జె.వెంకటేష్, ఎస్‌డీ నిసార్, టి.నారాయణ, శంకర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

పట్టు జారితే.. జిందగీ బర్బాద్!

కదులుతున్న రైలు వద్ద ప్రమాదకరంగా స్టంట్లు



కాచిగూడ: కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కొంత మంది బాలకులు ప్రమాదకర స్టంట్స్ చేస్తున్న ఓ వీడియో నెట్టింట్లో హల్చల్ చేస్తోంది. కాచిగూడ నుంచి చందానగర్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలు తలుపులు పట్టుకుని పరిగెడుతున్నట్లు ఆ వీడియోలో ఉంది. రైలు వేగం పుంజుకున్న తర్వాత రైలు ఎక్కుతున్నట్లు అందులో కనిపిస్తోంది. ప్లాట్‌ఫాం చివర ఉన్న విద్యుత్ స్తంభం సమీపించే వరకూ ఓ బాలుడు బయటకు వేలాడుతూ ఉండటం గమనార్హం. రైల్వే పోలీసులు వీరిని గుర్తించి తల్లిదండ్రులు మధ్య కౌన్సెలింగ్ ఇవ్వాలని నేటిజన్‌లు కామెంట్లు పెడుతున్నారు. ఇలా మరెవరూ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాటర్‌వర్క్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: వాటర్ వర్క్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సంస్థ ఎండీ అశోక్‌రెడ్డిని మంగళవారం వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ కోరింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బోర్డ్ అభివృద్ధి కోసం రెవెన్యూ పెంచడం, ఉద్యోగులు క్రమశిక్షణతో పనిచేయడం తదితర అంశాలను చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సలహాదారుడు ఎండీ షకీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. లక్ష్మీనారాయణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, అంజయ్య, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెరపైకి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుల నియామకం.!

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని డివిజన్ల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుల నియామకం తెరపైకొచ్చింది. డివిజన్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో నూతన అధ్యక్షుల నియామకం కోసం ఎమ్మెల్యేపై ఒత్తిడి చేస్తూ పలువురు పోటీ పడుతున్నారు. ఈ నియామక ప్రక్రియకు పార్టీ అధిష్టానం షెడ్యూల్ విడుదల చేయాలని అప్పటి వరకు తానేమీ చేయలేనని ఎమ్మెల్యే ముఠా గోపాల్ చెబుతూనే మరోవైపు కొత్త డివిజన్ అధ్యక్షుల నియామకానికి పచ్చజెండా ఊపుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.

◆ ఇదిలా ఉండగా.. రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తనను ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియమించారని మంగళవారం విలేకరుల సమావేశంలో శంకర్ ముదిరాజ్ ప్రకటించారు. అయితే ఈ విషయంపై ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఫోన్‌లో వివరణ కోరగా శంకర్ ముదిరాజ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.